నువ్వు పక్కనున్నప్పుడు
ఇచ్చే విలువ కంటే..
నువ్వు లేనప్పుడు
నీకు ఇచ్చే విలువే అవతలి వాళ్ల
మనసులో నీ స్థానం ఏంటో
తెలియజేస్తుంది

DD9 వార్త
తెలుగు దినపత్రిక
www.dd9vaartha.com
సంపుటి : 01 సంచిక : 176 గురువారం, 12, ఫిబ్రవరి 2026, పేజీలు - 06 వెల : 3/-

## ప్లకార్డులతో జగన్ నిరసన, కీలక డిమాండ్

**అమరావతి:** మాజీ సీఎం జగన్ నిరసనకు దిగారు. ప్లకార్డులు చేత బట్టి అసెంబ్లీ వద్ద ప్రభుత్వ వ్యతిరేక నిరసన లో పాల్గొన్నారు. పార్టీ ఎమ్మెల్సీలు.. ఎమ్మెల్యేలతో కలిసి అసెం బ్లీకి వచ్చారు. సభలో ప్రతిపక్ష పార్టీ గా మాట్లాడే అవకాశం ఇవ్వరు.. రాష్ట్రంలో శాంతి భద్ర తలు కాపాడరు అంటూ జగన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. గవర్నర్ ప్రసంగం వేళ సభలో వైసీపీ సభ్యులు పోడియం చుట్టు ముట్టారు. శాంతి భద్రతలు కాపాడాలంటూ నినాదాలు చేసారు. గవర్నర్ ప్రసంగం కొనసా గుతున్న సమయంలోనే వాకౌట్ చేసారు. పార్టీ నేతలతో జగన్ సమావేశం అయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. తొలి రోజు సమావేశాలకు వైసీపీ సభ్యులు హాజరయ్యారు. అసెంబ్లీ పరిసరాల్లో సహచర సభ్యులతో కలిసి మాజీ సీఎం జగన్ నిరసనగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. చేతిలో ప్లకార్డులతో జగన్ సభ వరకు నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. గవర్నర్ ప్రసంగం ప్రారంభం కాగానే వైసీపీ సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. శాంతి భద్రతలు కాపాడాలని... మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ఆపాలని... ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. లడ్డూ పై అసత్య ప్రచారం అంటూ స్లోగన్స్ ఇచ్చారు.

## మూడు కార్పోరేషన్లుగా హైదరాబాద్





### జలమండలి పరిధి విస్తరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
### జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్



**హైదరాబాద్,ఫిబ్రవరి 11 :** జలమండలి పరిధిని విస్తరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ)గా విభజించింది. ఈ క్రమంలోనే మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్ కొనసాగు తుండగా.. సైబరాబాద్‌కు శ్రీజన, మల్కాజ్‌గిరి వినయ్ కృష్ణారెడ్డిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. కాగా.. ఓఆర్ఆర్ పరిధిలో నీటి సరఫరా, సివరేజ్ నిర్వహణను జీహెచ్ఎంసీ నుంచి జలమండలికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధిని కూడా జలమండలి చేపట్టనుంది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధి కూడా చేపట్టనుంది. మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ, హైదరాబాద్ ఈడీగా సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.శశి కిరణాచారిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. అలాగే.. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్‌లతో కలిపి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసింది. ఎల్‌బీ నగర్, ఉప్పల్, మల్కాజిగిరి జోన్ ప్రాంతాలతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయగా.. సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌లతో జీహెచ్ఎంసీని విభజించింది. ప్రస్తుతం 1450 చదరపు కిలోమీటర్ల మేర మంచినీటి సరఫరాతో పాటు 650 చ.కి.మీ.ల మేర సివరేజ్ నిర్వహణ చేస్తున్న జలమండలి.. ఇక నుంచి 2,053 చ.కి.మీ. మేర మంచినీటి సరఫరాతో పాటూ సివరేజ్ నిర్వహణ చూడనుంది. కొత్తగా అవసరమైన ప్రాంతాల్లో సీవరేజ్ ట్రీట్మెంట్ ఎ÷-లాంట్లు నిర్మించేందుకు జలమండలి చర్యలు తీసుకోనుంది. జీహెచ్ఎంసీని మొత్తం 6 జోన్లు, 30 సర్కిళ్లు, 150 వార్డులుగా ప్రభుత్వం విభజించింది. శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్‌లను జోన్లుగా నిర్ణయించింది. ఆయా జోన్ల పరిధిలో సర్కిళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ జోన్: ఆదిభట్ల, బడంగ్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్. చార్మినార్ జోన్: సంతోష్ నగర్, యాకత్‌పురా, మలక్‌పేట, చార్మినార్, మూసారాంబాగ్. ఖైరతాబాద్ జోన్: మిగతా2లో...

## అసెంబ్లీలో సబ్జెక్ట్‌పై అవగాహనతో రావాలి

**● ఆవు కథలు చెప్పి తప్పించుకోరాదు ● ప్రతిరోజూ అటెండెన్స్ ఉండాల్సిందే ● ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సూచన**



**అమరావతి,ఫిబ్రవరి 11 :** వ్యక్తిగత కక్షల ప్రస్తావనకు అసెంబ్లీని వేదికగా చేసుకోవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సూచించారు. సమస్యలను చర్చించి సిద్దంగా ఉండాలన్నారు. సబ్జక్ట్‌పై ప్రిపేర్ రావాలని అన్నారు. ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 నెలలుగా కూటమి నేతల ఐక్యత కొనసాగుతోందని చెప్పారు. కింది స్థాయిలోనూ ఇదే పరిస్థితి ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో 3 పార్టీల నేతలు సమావేశాలు పెట్టుకుంటూ ఐక్యత పెంచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేల పనితీరుపై అసెంబ్లీ మిగతా2లో...

## వందేమాతర గీతం ఇక తప్పనిసరి

**జనగణమన కంటే ముందే వందేమాతరం**
**ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11 :** అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో ఇక నుంచి జాతీయ గీతం జనగణమన కంటే ముందుగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించడాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది. ఈ మేరకు
మిగతా2లో...

## మున్సిపోల్స్‌లో రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగం

**- ఎక్స్ వేదికగా కెటిఆర్ తీవ్ర ఆరోపణలు**



**హైదరాబాద్,ఫిబ్రవరి 11 :** మున్సిపల్ ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ క్రమంలో గులాబీ పార్టీ శ్రేణులను ఉద్దేశిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అలానే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఫైర్ అయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా వీరోచితంగా పోరాడిన గులాబీ సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ
మిగతా2లో...

## కరీంనగర్‌లో ఓటేసిన బండి దంపతులు

**ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌కు చిత్తశుద్ది లేదని వ్యాఖ్య**
**కెసిఆర్‌పై చర్యలకు వెనకాడుతున్నారని విమర్శ**



**కరీంనగర్,ఫిబ్రవరి 11 :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జ్యోతినగర్ ఎస్ఆర్ హైస్కూల్లో కుటుంబ సభ్యులతో కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బండి సంజయ్ మరోసారి విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేస్తున్నారో సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ రెడ్డివి ఊకదంపుడు ప్రసంగాలు మాత్రమే అని ఎద్దేవా చేశారు. మిగతా2లో...

## మున్సిపోల్స్‌పై పీపుల్స్ పల్స్ సర్వే




- అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు
- 7 కార్పోరేషన్లలో 5 కాంగ్రెస్, 2 బిజెపి గెలుపు
- పలుచోట్ల ఎంఐఎం కీలకం కానుందని వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి 11 :** తెలంగా ణలో మున్సిపల్ ఎన్నికలు కోలాహలం ముగిసింది. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివెళ్లారు. మిగతా2లో...

## అమెరికాకు తలొగ్గిన భారత ప్రభుత్వం

**● వాణిజ్య ఒప్పందంతో అమెరికాకే లాభం ● ఎన్‌స్టీన్ ఫైల్స్‌లో అనిల్ అంబానీ, హర్దీప్ పురిల ప్రస్తావ ● బడ్జెట్ చర్చలో రాహుల్ విమర్శలు ● రాహుల్ వ్యాఖ్యలపై గందరగోళం**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11:** అమె రికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మేలు కలిగించేలా ఉందే తప్ప.. భారత్‌కు దీనివల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడారు. తన ప్రసం గంలో వాణిజ్య ఒప్పందంతో పాటు ఏఐ ప్రభా వం వంటి అంశాల గురించి ప్రస్తావించారు. ప్రపంచంలో మారుతున్న మిగతా2లో...

## మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు

- ● 14న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న మంత్రి కేశవ్
- ● 15,16. సెలవులు..17, 18వ తేదీల్లో బడ్జెట్‌పై చర్చ
- ● 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు
- ● బిఎసి సమావేశంలో సమావేశాల నిర్వహణపై నిర్ణయం




**అమరావతి,ఫిబ్రవరి 11** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 7 వరకు నిర్వహించాలని నిర్ణయం తీసుకు న్నా రు. 14 ఆర్థిక మంత్రి బడ్జెట్ సమర్పిస్తారు. అసె ంబ్లీ సమావేశాల నిర్వహణపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. మార్చి 7వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతిరోజూ మిగతా2లో...

## ఓటేసిన పలువురు ప్రముఖులు





2లో

- కొడంగల్‌లో ఓటేసిన సిఎం రేవంత్
- మధిరలో ఓటేసిన భట్టి విక్రమార్క

# మున్సిపోల్స్‌పై పీపుల్స్ పల్స్ సర్వే

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసిపోగా.. బూత్ లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. అయితే, ఎన్నికలు ముగిసిన వెంటనే ఎగ్జిట్ పోల్స్ విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరిగిన ఈ పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోనుందని పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించింది. వారి అంచనాల మేరకు మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబూబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జోరు ప్రదర్శించింది. కరీంనగర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను బీజేపీ కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించింది. ఈ రెండు మున్సిపల్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించనుంది.నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఎంఐఎం కింగ్ మేకర్ కానున్నదని వెల్లడించింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క మున్సిపల్ కార్పొరేషన్ గెలిచే అవకాశాలు లేవని చెప్పింది. ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టును నిరూపించుకోనుందని సర్వే చెప్పింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించి, వాటిని కైవసం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికలు కోలుకోలేని దెబ్బ తీసేలా ఉన్నాయని తెలిపింది.. ఒక్క మున్సిపల్ కార్పొరేషన్‌ను కూడా గెలుచుకునే అవకాశం ఆ పార్టీకి లేదని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ కార్పొరేషన్లలో అధికార పీఠాన్ని నిర్ణయించడంలో ఎంఐఎం కీలక పాత్ర పోషించనుందని సర్వే వెల్లడించింది.116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ 36శాతం , బీఆర్ఎస్ 29.7శాతం, బీజేపీ 19.3శాతం ఓట్లను సాధించవచ్చని సర్వే పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ 1210-1290 వార్డులను, బీఆర్ఎస్ 860-930 వార్డులను, బీజేపీ 250-270 వార్డులను గెలుచుకునే అవకాశం ఉందని సర్వే చెబుతోంది. మొత్తంగా చూస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొదటి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పట్టును మరింత పటిష్టం చేసుకోగా, బీఆర్ఎస్, బీజేపీలు తమ ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతున్నాయనే విధంగా సర్వే ఫలితాలు వెలువరించింది రామగుండంలో కాంగ్రెస్ 30-34, బీఆర్ఎస్ 16-20, బీజేపీ 3-6, ఇతరులు 4-7 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మంచిర్యాలలో కాంగ్రెస్ 39-43, బీఆర్ఎస్ 8-12, బీజేపీ 6-9, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. కొత్తగూడెంలో కాంగ్రెస్ 28-34, బీఆర్ఎస్ 7-9, సీపీఐ 14-16, ఇతరులు 2-4 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ 26-30, బీఆర్ఎస్ 18-22, బీజేపీ 6-8, ఎంఐఎం 2-4, ఇతరులు 0-1 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. నల్లగొండలో కాంగ్రెస్ 21-26, బీఆర్ఎస్ 8-12, బీజేపీ 6-10, ఎంఐఎం 2-4, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం. నిజామాబాద్ లో కాంగ్రెస్ 10-16, బీఆర్ఎస్ 2-4, బీజేపీ 26-31, ఎంఐఎం 8-12, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. కరీంనగర్ లో కాంగ్రెస్ 14-16, బీఆర్ఎస్ 10-12, బీజేపీ 24-29, ఎంఐఎం 6-9, ఇతరులు 1-3 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మొత్తంగా 68-76 మున్సిపాలిటీలను అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోనుంది. 29-36 మున్సిపాలిటీలను ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, 3-5 బీజేపీ, 0-1 ఎంఐఎం గెలుచుకునే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ తన సర్వే ఫలితాల్లో పేర్కొంది. 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీకి 36 శాతం, బీఆర్ఎస్ కు 29.7 శాతం, బీజేపీకి 19.3 శాతం, ఏఐఎంఐకు 2 శాతం ఓట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని పీపుల్స్ పల్స్ సర్వే తెలిపింది. కాంగ్రెస్ పార్టీ 1210-1290, బీఆర్ఎస్ 860-930, బీజేపీ 250-270, ఏఐఎంఐఎం 35-44, సీపీఐ 12-17, సీపీఎం 10-14, ఇతరులు 90-110 వార్డులు గెలుపొందే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ వెల్లడించింది. దాదాపు 70 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకునే అవకాశం ఉందని సర్వే పేర్కొంది. ముఖ్యంగా మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబూబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయనుందని సర్వే అంచనా వేసింది.

## కరీంనగర్‌లో ఓటేసిన బండి దంపతులు

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్‌కు రేవంత్ భయపడుతున్నారా? కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకోరా? అని మంత్రి ప్రశ్నించారు. అంతేకాకుండా.. రేవంత్ రెడ్డికి రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ.. రైతులపై లేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. యూరియా పక్కదారి పడుతున్నా ఏమిపాట్టడం లేదా అని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్‌లో యూరియా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కేంద్రాన్ని విమర్శించడం తప్పు.. రాష్ట్రం ఏం చేస్తోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు ద్రోహి అంటూ వ్యాఖ్యానించారు. టీవీల ముందు తప్పు.. రైతుల పట్ల బాధ్యత లేదా అని, యూరియా మీద కనీసం సమీక్ష చేయరా అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ హయాంలో రైతులు గోసపడారని మంత్రి అన్నారు.

## ఎన్నికల అధికారుల తీరుపై ఎంపి ఆగ్రహం



**నిజామాబాద్,ఫిబ్రవరి 11 :** నిజామాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ హల్‌చల్ చేశారు. హరిచరణ్ మార్వాడీ స్కూల్ పోలింగ్ కేంద్రంలో పోలీసులు, ఎన్నికల సిబ్బందిపై అర్వింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అభ్యర్థిని పోలీసులు బయటకు పంపేశారని, ఎన్నికల సిబ్బంది తమకు సహకరించడం లేదని ఎంపీకి కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎంపీ.. పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. సంగతి చూస్తాను అని పోలీసులను ఉద్దేశించి హెచ్చరించారు. ఈ విషయంపై జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం పంపిన ఎంపీ అర్వింద్.. బీజేపీ అభ్యర్థిని బయటకు పంపిన అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్లు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం గం.9:00 నుంచి మధ్యాహ్నం గం.1:30 వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈనెల 14న బడ్జెట్ సమావేశం నిర్వహించనుంది. 15, 16న సెలవులు కాబట్టి 17, 18వ తేదీల్లో బడ్జెట్‌పై చర్చ, 18న రాష్ట్ర పద్దుపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరణ ఉంటుంది.19వ తేదీ నుంచి 8 పనిదినాలు, డిమాండ్ల గ్రాంట్లపై అసెంబ్లీ బీఏసీ చర్చించనుంది ఈ నెల 28న శనివారం నాడు కూడా అసెంబ్లీ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి. మార్చి 1, 2, 3వ తేదీల్లో అసెంబ్లీకి సెలవు దినాలుగా నిర్ణయించింది. మార్చి 6, 7న బడ్జెట్‌పై మరోసారి చర్చించనున్నారు. ఆ తర్వాత అవసరం మేరకు అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలా? వద్దా? అనే విషయమై అసెంబ్లీ బీఏసీ నిర్ణయించనుంది. అసెంబ్లీ సమావేశాల్లో రోజూ జీరో అవర్ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. 17 రోజులపాటు అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహించను న్నారు. 15 ఆదివారం కాగా.. మహా శివరాత్రి తర్వాత రోజు 16న సెలవు ప్రకటించారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు నిర్వహించను న్నారు. మార్చి 1, 2, 3 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. మార్చి 6న అమరావతిలోనే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమావేశాలు జరగనున్నాయి. ఉదయం 10 గంటలకు ప్రశ్నోత్తరాలు ముగించాలని.. రోజూ జీరో అవర్ నిర్వహించాలని బీఏసీ భేటీలో నిర్ణయిం చారు. డిమాండ్ ఫర్ గ్రాంట్స్‌పై 8 రోజుల పాటు చర్చ జరగనుంది.

ఆరు ఆర్డినెన్స్‌లకు సభ ఆమోదం తెలపనుంది. సమావేశాల సందర్భంగా పలు కీలక చర్చలు, బిల్లుల ఆమోదం జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభుత్వ విధానాలు, ఆర్థిక ప్రణాళికలపై ప్రతిపక్షం నుంచి తీవ్ర చర్చలు జరిగే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బడ్జెట్ సమావేశాల మధ్యలో ఎమ్మెల్యేల కోసం ప్రత్యేక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.

ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలకు ఆటల పోటీలు నిర్వహించను న్నారు. సభ్యుల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడమే లక్ష్యంగా ఉన్నట్లు సమాచారం. ఈసారి అసెంబ్లీ సమావేశాలు రాజకీయంగా, పరిపాలనా పరంగా కీలకంగా మారనున్నాయి.

## అమెరికాకు తలొగ్గిన భారత ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

పరిణామాలకు అనుగుణంగా బడ్జెట్ ఏమాత్రం ప్రతిబింబించ లేదన్నారు. ప్రపంచమంతా ఏఐ యుగంలోకి వెళ్తోందని చెబుతున్నారు. దీనివల్ల భారతీయ ఐటీ కంపెనీలు నష్టపోయే ప్రమాదం ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగాలకు ప్రమాదం ఉంది. మన దేశానికి ప్రతిభావం తులైన యువతరం పెద్ద ఆస్తి. ఏఐకి ఇంధనమే డేటా.. డేటా లేకుండా ఏఐ ఏమీ చేయలేదు. అమెరికా సూపర్ పవర్‌గా కొనసాగాలంటే భారత్ డేటానే కీలకం. గతంలో అధిక జనాభాను సమస్యగా భావించేవారు.. కానీ జనాభా మనకు అతిపెద్ద ఆస్తి. కానీ మన డేటాను రక్షించుకునేందుకు ఇండియా చర్యలు తీసుకోలేదు. అమెరికా కంపెనీల కోసం ట్యాక్స్ హాలిడే ప్రకటిం చిందని రాహుల్ గాంధీ అన్నారు.మన దేశం ఏ దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలో అమెరికా చెబుతోంది. వాళ్లు చెప్పినట్లు చేయకపోతే 50 శాతం టారిఫ్‌లు వేస్తామని బెదిరిస్తున్నారు. అమెరికా డిమాండ్లకు తలొగ్గి కీలక వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ ద్వారాలు తెరిచింది. గతంలో భారత ఉత్పత్తులపై ఒకప్పుడు కేవలం 3 శాతం పన్ను ఉండేది. ఇప్పుడు అది 18 శాతానికి చేరింది. అమెరికా దిగుమతులను 46 బిలియన్ డాలర్ల నుంచి 100 బిలియన్ డాలర్లకు పెంచేశారు. భారత్‌కు ఈ ఒప్పందం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదు. డాలర్‌ను రక్షించుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఎప్‌స్టీన్ ఫైల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త అనీల్ అంబానీ పేరు వచ్చినా.. ఎందుకు జైలులో పెట్టలేదని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించా రు. వ్యాపారవేత్త అనీల్ అంబానీ ఎందుకు జైలులో లేదని నేను అడగాలనుకుంటున్నాను? దీనికి కారణం ఆయన పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉంది. అతన్ని (అనీల్ అంబానీ) ఎప్‌స్టీన్‌కు పరిచయం చేసిన హర్‌దీప్ పూరిని కూడా నేను ఒకటి అడగాలనుకుంటున్నాను. అతన్ని ఎవరు పరిచయం చేశారో నాకు తెలుసు. హర్దీప్ పూరికి అతన్ని ఎవరు పరిచేశారో తెలుసు' అని అన్నారు. పరోక్షంగా రాహుల్ మోడీనుద్దేశించి వ్యాఖ్యానిం చారు. బ్జడెట్‌పై ప్రసంగం సందర్భంగా రాహుల్ గాంధీ ఎప్‌స్టీన్‌ల్స్ గురించి ప్రస్తావన తీసుకురాగా.. స్పీకర్ స్థానం లో ఉన్న జగదాంబికా పాల్ అభ్యంతరం వ్యక్తంచేశారు.అదానీ, అనిల్ అంబానీ, హర్దీప్‌సింగ్ పూరీ పేర్లను ప్రస్తావించడంపై రవిశంకర్ ప్రసాద్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. దీంతో రాహుల్ గాంధీ వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలని స్పీకర్ ఆదేశించారు. బ్జడెట్ గురించి మాత్రమే మాట్లాడాలని స్పీకర్ సూచించారు. పలుమార్లు రాహుల్ గాంధీ మాట్లాడేందుకు ప్రయత్నించగా.. అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అమెరికాకు తలొగ్గి డేటాను, వ్యవసాయాన్ని, ఇంధన రంగాన్ని అమ్మకానికి పెట్టారంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించి తన ప్రసంగాన్ని ముగించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న పిసిసి చీఫ్



**నిజామాబాద్,ఫిబ్రవరి 11 :** పట్టణంలోని సన్ ఫ్లవర్ హైస్కూల్‌లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం ఓటు అని, ఓటింగ్ శాతం పెరిగినప్పుడే సమాజానికి మేలు చేసే నాణ్యమైన నాయకులు వస్తారని పేర్కొన్నారు. నిజామాబాద్ గడ్డపై కాంగ్రెస్ విజయం ఖాయ మని ధీమా వ్యక్తం చేస్తూనే, బీజేపీ మతం పేరు తో ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తోందని విమర్శి ంచారు. అభివృద్ధికి పట్టం కట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్య తగా ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అసెంబ్లీలో సబ్జక్ట్‌పై అవగాహనతో రావాలి

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాల సమయంలో మాట్లాడతా. 40 మందిని వ్యక్తిగతంగా పిలిపించుకుని మాట్లాడతా. ఆవు కథలు చెప్పడం మాని స్జబెక్ట్ ప్రిపేర్ అయి సభకు రావాలి. ఎవరేం మాట్లాడుతున్నారో నేనూ నోట్ చేసుకుంటా అని అన్నారు. అసెంబ్లీ జరుగుతున్నప్పుడు ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రతి ఒక్కరూ ఉండాలి. నేను కూడా రోజూ ఉదయం 11 గంటల నుంచి సెషన్ అయ్యే వరకూ అసెంబ్లీలో ఉంటా. సభలో మాట్లాడేది 5 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీ అని గుర్తుపెట్టుకోవాలని చంద్రబాబు అన్నారు. అక్కడ ఏం మాట్లాడినా వారి కోసమేనని గ్రహించాలి. అనుకున్న విషయాన్ని 3 నుంచి 7 నిమిషాల్లో మాట్లాడాలి. కూటమి ప్రభుత్వంతో ప్రజలకు జరుగుతున్న లబ్ధిని ఎప్పటికప్పుడు చెప్పాలి. రూ.లక్ష కోట్లకు పైగా హైవే పనులు, రూ.90వేల కోట్లకు పైగా రైల్వే పనులు జరుగుతున్నాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్ రూ.450 కోట్ల నష్టంలో ఉంది. నష్టాలను అధిగమించి రూ.54 కోట్ల లాభాల్లోకి రావడం శుభపరిణామం. కేంద్ర ప్రాయోజికత కార్యక్రమాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. అన్ని మతాలను గౌరవించాలి.. భక్తుల సెంటిమెంట్‌ను దెబ్బతీయకూడదు. జగన్‌కు మతాలపై గౌరవం లేనందునే వైకాపా హయాంలో రామతీర్థం సహా అనేక ఆలయాలపై దాడులు జరిగాయి. తిరుమల శ్రీవారి లడ్డూతో పాటు ఎక్కడ వీలైతే అక్కడ కల్తీకి పాల్పడ్డారు' అని చంద్రబాబు అన్నారు.

## వందేమాతర గీతం ఇక తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కొత్త నిబంధలను అమల్లోకి తెచ్చింది. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో అందరూ లేచి నిలబడాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అంతేకాకుండా అన్ని పౌరపురస్కారాలు ఇచ్చే సమయంలో, రాష్ట్రపతి హాజరయ్యే అన్ని కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపించాలని తెలిపింది. అయితే సినిమా హాళ్లలో దీనిని ప్రదర్శించాల్సిన అవసరం లేదని నిబంధనల్లో పేర్కొంది. జాతీయ గీతం, గేయం పాడుతుండగా.. అంతరాయం కలిగించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. కొత్త నిబంధనల కింద బాధ్యులకు గరిష్ఠంగా మూడేళ్ల జైలుశిక్ష విధించనున్నారు.ఇదిలా ఉంటే.. బంకించంద్ర ఛటర్జీ తొలుత 1875లో వందేమాతరాన్ని రచించారు. తర్వాత తన ఆనంద్‌మఠ్ నవలలో దీన్ని భాగం చేశారు. ప్రస్తుతం కేందప్రభుత్వం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో తాజా ఉత్తర్వులు వచ్చాయి. అందులో ఆరు చరణాలను పాడాలని కేంద్రం పేర్కొంది. వాటిని 3 నిమిషాల 10 సెకన్లలో ఆలపించాలి. స్వాతంత్య్ర పోరాట సమయంలో ముస్లింలీగ్ అభ్యంతరాల మేరకు.. ఆరు భాగాల్లోంచి ఎలాంటి మతపరమైన ప్రస్తావనా లేని తొలి రెండింటిని మాత్రమే కాంగ్రెస్ స్వీకరించింది. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభుత్వం వివాదంలేని తొలి రెండు భాగాలతో.. వందేమాతరాన్ని జాతీయ గేయంగా ప్రకటించింది.

## ఓటేసిన పలువురు ప్రముఖులు

**● కొడంగల్‌లో ఓటేసిన సిఎం రేవంత్ ● మధిరలో ఓటేసిన భట్టి విక్రమార్క**

**హైదరాబాద్,ఫిబ్రవరి 11 :** మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీల్లో ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగిం చుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కొడంగల్ లో ఓటు వేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన హైదరాబాద్‌కు తిరిగి బయల్దేరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిరలో ఓటేశారు. నిజామాబాద్ పట్టణంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కరీంనగర్ పట్టణంలో ఓటేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకోవాలని బండి సంజయ్ కోరారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపి ధర్మిపురి అర్వింద్ తదితరులు కూడా తమ ఓటు హక్కను వినియోగించుకున్నరు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరుగుతున్న ఈ పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

## భూపాలపల్లిలో లక్ష రూపాయాలు సీజ్

**జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి 11:** మున్సిపల్ ఎన్నికల వేళ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పోలింగ్ కేంద్రం సమీపంలో రూ.లక్ష రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 22వ వార్డులోని పోలింగ్ కేంద్రం సమీపంలోని ఒక బండ కింద డబ్బులు దాచి, ఓటర్లకు పంచుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకుల చేతిలో ఉన్న డబ్బును పోలీసులు సీజ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఈ డబ్బులను పంచుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బుర్రా సదానందాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాగా, కాంగ్రెస్ ఆరోపణలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండిం చారు. పట్టుబడిన సొమ్ముతో తమకెలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కావాలనే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. నగామలో మున్సిపల్ ఎన్నికలో నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని ఓటర్లు ఆరోపిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సరైన ఏర్పాట్లు చేయలేదని వాపోతున్నారు. వృద్ధుల కోసం వీల్ చైర్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో వారిని చేతులపైనే మోసుకెళ్లాల్సి వస్తుంది.

## మూడు కార్పోరేషన్లుగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బోరబండ, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట. రాజేంద్రనగర్ జోన్: రాజేంద్రనగర్, అత్తాపూర్, బహదూర్‌పుర, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, జంగమ్మెట్, గోల్కొండ జోన్: గోషామహల్, కార్వాన్, గోల్కొండ, మెహిదీపట్నం, మాసాబ్ ట్యాంక్. సికింద్రాబాద్ జోన్: కవాడిగూడ, ముషీరాబాద్, అంబర్‌పేట్, తార్నాక, మెట్టుగూడ

## మున్సిపోల్స్‌లో రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

పురపాలక సమరంలో మీరు కనబరిచిన పోరాట స్ఫూర్తి బీఆర్ఎస్‌కు కొండంత బలాన్నిచ్చింది. పార్టీలో ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్ని నింపింది. రెండేళ్ల పాలనలో ఘోరమైన పరిపాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్.. ఓటమి భయంతోనే ఈ ఎన్నికల్లో ఇంతటి దౌర్జన్య కాండకు దిగారు. కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో మొదలైన పరాభవం, పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతోనే అడుగడుగునా రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు' అని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అక్రమంగా లూటీ చేసిన వేలకోట్ల ప్రజాధనంతో ప్రజాతీర్పునే మార్చాలన్న ఈ కుట్రలను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. పోలీసు శాఖను అడ్డంపెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణులపై సాగించిన వేధింపుల పర్వానికి, దాడులకు రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ప్రజలకిచ్చిన హామీలను, మొత్తంగా పరిపాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన పాపం రేవంత్ రెడ్డిని ప్రతినిత్యం వెంటాడుతూనే ఉంటుంది' అంటూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# నిజామాబాద్‌లో ప్రశాంతంగా మున్సిపల్ పోలింగ్

- ఉత్సాహంగా ఓటేసిన ఓటర్లు
- మధ్యాహ్నం నుంచి పుంజుకున్న ఓటింగ్
- కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి







**నిజామాబాద్ జిల్లా 11 ఫిబ్రవరి(డీడీ9 వార్త) :** నిజామాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసింది. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లో ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం వేళ మందకొడిగా సాగిన ఓటింగ్, మధ్యాహ్నం 1 గంట తర్వాత ఒక్కసారిగా పుంజుకుంది. సాయంత్రం వరకు ఓటర్లు క్యూలైన్లలో బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా సగటున 48.55 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా భీంగల్‌లో 63.65 శాతం ఓటింగ్ నమోదు కాగా, నిజామాబాద్ కార్పొరేషన్‌లో 43.18 శాతంతో ఓటింగ్ కొనసాగింది. బోధన్‌లో 61.77 శాతం, ఆర్మూర్‌లో 60.07 శాతంగా పోలింగ్ నమోదైంది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి నిజామాబాద్, ఆర్మూర్ పట్టణాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించారు. ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలను, హెల్ప్ డెస్కులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెబ్ క్యాస్టింగ్ ద్వారా నిరంతరం నిఘా ఉంచామని తెలిపారు. ఓటరు గుర్తింపు కార్డు లేని వారు ఎన్నికల సంఘం సూచించిన 18 రకాల ఇతర కార్డులను చూపించి ఓటు వేసేలా విస్తృత ప్రచారం చేయడం వల్ల ఓటింగ్ శాతం పెరిగిందన్నారు.

పకడ్బందీ నిఘా.. 13న లెక్కింపు :

సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఎన్నికల పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి క్షేత్రస్థాయిలో పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి భారీ భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఈ నెల 13న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

# ఎడపల్లి, సాలూర మండలంలో వృథాగా భగీరథ జలాలు

- మంగల్‌పహాడ్‌లో పగిలిన పైప్‌లైన్
- సాలూరా జాతీయ రహదారిపై ప్రవహిస్తున్న నీరు
- అధికారుల పర్యవేక్షణ కరువు.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు





**బోధన్, నిజామాబాద్ జిల్లా 11 ఫిబ్రవరి(డీడీ9 వార్త) :** ఎడపల్లి, సాలూర మండలంలోని పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీరు వృథాగా రోడ్ల పాలవుతోంది. ఒకవైపు వేసవి కాలం సమీపిస్తుండటంతో నీటి పొదుపుపై అవగాహన కల్పించాల్సిన అది . కారులు.. క్షేత్రస్థాయిలో జరుగుతున్న లీకేజీలను పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎడపల్లి మండలం మంగల్‌పహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాల సమీపంలో బుధవారం మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ ఒక్కసారిగా పగిలిపోయింది. దీంతో వందలాది లీటర్ల తాగునీరు ఉప్పొంగి రోడ్డుపైకి చేరింది. పాఠశాల పరిసరాలన్నీ నీటితో నిండిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. సాలూర మండల కేంద్రంలోని జాతీయ ప్రధాన రహదారిపై కూడా పైప్‌లైన్ లీకేజీ కారణంగా గత 20 రోజులుగా తాగునీరు భారీగా వృథా అవుతోంది. రహదారిపై నీరు నిలవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తాగునీరు ఇలా డ్రైనేజీల పాలవుతున్నా అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మంగల్‌పహాడ్, సాలూర ప్రాంతాల్లో పగిలిన పైప్‌లైన్లకు మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నిజామాబాద్‌లో జిల్లాలో మూడు అంచెల భద్రత మధ్య ప్రశాంతంగా పోలింగ్

- వృద్ధ ఓటరికి సీపీ సాయం.. మానవీయతకు నిదర్శనం
- ఆర్మూర్, బోధన్‌లలోనూ సీపీ తనిఖీలు
- కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఎన్నికల నిఘా








**నిజామాబాద్ జిల్లా 11 ఫిబ్రవరి(డీడీ9 వార్త) :** నిజామాబాద్ జిల్లాలో మున్సిపల్ పోరు హోరాహోరీగా సాగుతున్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అత్యంత అప్రమత్తతతో వ్యవహరించింది. నిజామాబాద్ నగరంతో పాటు ఆర్మూర్, బోధన్, భీంగల్ పట్టణాల్లో బుధవారం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య స్వయంగా పర్యవేక్షించారు. ఉదయం నుండే క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు.మూడు అంచెల నిఘా.. 1203 కెమెరాలతో పహారాఎన్నికల సరళిని ఎప్పటికప్పుడు గమనించేందుకు పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాల్లో కలిపి మొత్తం 1,203 వెబ్ ఐపీ కెమెరాలను ఇంటర్నెట్‌తో అనుసంధానించారు. సీపీ గారు స్వయంగా కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ కేంద్రాల వద్ద రద్దీని, ఓటర్ల క్యూ లైన్లను వీక్షించారు. ఎక్కడైనా జనం గుమిగూడినా లేదా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే సూచనలు కనిపించినా.. వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన సీపీ, ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఏకో ఫ్రెండ్లీ మోడల్ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి అక్కడి ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంద్రశేఖర్ కాలనీ, కుమార్ గల్లీ, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, కోటగలి, బర్కత్పురా నేషనల్ హైస్కూల్, ధర్మపురి హిల్స్‌లోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఒక వృద్ధుడిని వీల్ చైర్‌లో ఎక్కించడానికి ఎవరూ లేని సమయంలో సీపీ స్వయంగా ముందుకొచ్చి సహాయం చేశారు. ఉన్నతాధికారి హోదాలో ఉండి కూడా సామాన్యుడి పట్ల ఆయన చూపిన ఈ మానవీయత ఓటర్లను ఆకట్టుకుంది.ఆర్మూర్, బోధన్‌లలోనూ ముమ్మర తనిఖీలుమధ్యాహ్న సమయానికి సీపీ తన పర్యటనను ఆర్మూర్, బోధన్ పట్టణాలకు విస్తరించారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయం, సంతోష్ నగర్ విద్యా హైస్కూల్ కేంద్రాల్లో భద్రతను సమీక్షించారు. అనంతరం బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ మధుమలాంచ హైస్కూల్, బస్తీ దవాఖానా కేంద్రాలను సందర్శించి బందోబస్తుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు. ఓటర్లతో సాధారణ ప్రజలతో పోలీసులు ఎంతో వినయంగా, మర్యాదగా మెలగాలని సూచించారు. విధుల్లో ఏ చిన్నపాటి అలసత్వం వహించినా సహించేది లేదని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఏవైనా అవాంతరాలు జరిగే అవకాశం ఉంటే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ భారీ భద్రతా పర్యవేక్షణలో మున్సిపల్ కమిషనర్ దిలీప్, ఏసీపీలు ప్రకాష్ (టౌన్), మస్తాన్ అలీ (ట్రాఫిక్), వెంకటేశ్వర్ రెడ్డి (ఆర్మూర్), శ్రీనివాస్ (బోధన్), సీఐలు శ్రీనివాసరాజ్, సురేష్ కుమార్, సాయినాథ్, ఎస్సైలు ముజాహిద్, సతీష్, వెంకట్రావు, షరీఫ్ ఎలక్షన్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

# బోథ్ శివభక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి రూ.34 లక్షలు మంజూరు





**ఆదిలాబాద్ జిల్లా బోథ్: ( డిడి 9 వార్త ) :**బోథ్ పట్టణంలోని పురాతన ప్రాచీన దేవస్థానమైన శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం పునః నిర్మాణ టెండర్ అప్రూవల్ ప్రక్రియను ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ బోథ్ పట్టణ మాజీ సర్పంచ్ మేరుగు నరసింహ దాస్ ప్రోద్బలంతో బోథ్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ సహకారంతో మాజీ కేంద్ర మంత్రివర్యులు వేణుగోపాల్ చారి చొరవతో టెండర్ అప్రూవల్ చేయించడం జరిగింది. టెండర్ అప్రూవల్ లెటర్ ను వేణుగోపాల్ చారి మరియు ఆడే గజేందర్ బోథ్ పట్టణ ఆలయ కమిటీ సభ్యులకు అప్రూవల్ లెటర్ ను అందజేయడం జరిగింది.బోథ్ పట్టణంలోని శివభక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ.34 లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ మంజూరు పత్రాలను మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి గారు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారి చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారుఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆలయ అభివృద్ధికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, బోథ్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్,మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్,మాజీ సర్పంచ్ నరిింహ దాస్,ఉప సర్పంచ్ పుంద్రు విజయలక్ష్మి,రాజా రెడ్డి, వార్డు సభ్యులు బిట్లింగు గిరీష్, కట్కూరి సాయి,దొర భవాని రమేష్,బొజ్జ సాయన్న, బారె నాగేందర్. మెరుగు భోజన్న, తడక పోశెట్టి, పద్మశాలి సంఘం కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# బోధన్‌లో దొంగ ఓట్ల కలకలం : ఇద్దరిపై కేసులు నమోదు



**బోధన్, నిజామాబాద్ జిల్లా 11 ఫిబ్రవరి(డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో అక్రమాలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులు పోలీసులకు చిక్కారు. రాకాసిపేట్, గోశాల ఏరియాల్లో ఇతరుల పేర్లతో దొంగ ఓట్లు వేయడానికి ప్రయత్నించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. పట్టణంలోని రాకాసిపేట్ బూత్ నంబర్ 24, గోశాల ఏరియాలోని బూత్ నంబర్ 78 పోలింగ్ కేంద్రాల్లో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. నిందితులు ఇతరులకు సంబంధించిన పత్రాలను సృష్టించి, తప్పుడు గుర్తింపు కార్డులతో ఓటు వేసేందుకు ప్రయత్నించారు. ఓటర్ల గుర్తింపు కార్డులను తనిఖీ చేస్తున్న సమయంలో పోలింగ్ ఏజెంట్లు, సిబ్బందికి అనుమానం వచ్చి వారిని ప్రశ్నించగా దొంగ ఓట్లు వేయడానికి వచ్చినట్లు తేలింది. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను సదరు వ్యక్తులపై ఎన్నికల నియమావళి, సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేశామని సీఐ పేర్కొన్నారు. ఎవరైనా ఇతరుల ఓట్లు వేయడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# బాల్కొండలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం



**నిజామాబాద్ జిల్లా 11 ఫిబ్రవరి(డీడీ9 వార్త) :**బాల్కొండ మండల కేంద్రంలోని ముదిరాజ్ కాలనీలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. గురువారం నుంచి ప్రారంభం కానున్న ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. వార్షికోత్సవం సందర్భంగా ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. అనంతరం పుణ్యహవాచనం, అఖండ దీపారాధన నిర్వహించనున్నారు. భక్తుల సౌకర్యార్థం, లోక కల్యాణం కోసం ఆలయ ప్రాంగణంలో చండీయాగం, గణపతి హోమాలను శాస్త్రోక్తంగా జరిపించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముదిరాజ్ కాలనీలో వెలసిన పెద్దమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి




**నిజామాబాద్ జిల్లా 11 ఫిబ్రవరి(డీడీ9 వార్త) :**కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గురువారం దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ & రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ పిలుపునిచ్చింది. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని వారు మండిపడ్డారు. పెన్షనర్ల హక్కులను కాపాడాలని, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో జిల్లాలోని పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు రామ్మోహన్రావు, శిర్ప హనుమాన్లు, ఈవిల్ నారాయణ, రాధా కిషన్, సాంబశివరావు, ప్రసాద రావు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల బారులు.. సాలూరలో గందరగోళం

- ఫెర్టిలైజర్ యాప్‌లో స్టాక్ ఉన్నట్లు చూపడంతో భారీగా తరలివచ్చిన కర్షకులు
- ఇతర సంఘాల్లో కొరత.. సాలూరకు పోటెత్తిన వైనం




**బోధన్, నిజామాబాద్ జిల్లా 11 ఫిబ్రవరి(డీడీ9 వార్త) :**సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద బుధవారం రైతులు భారీ సంఖ్యలో క్యూ కట్టారు. యూరియా కోసం రైతులు బారులు తీరడంతో అక్కడ తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది. చుట్టుపక్కల మండలాల్లోని సహకార సంఘాల్లో యూరియా కొరత ఏర్పడటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే ప్రభుత్వ ఫెర్టిలైజర్ యాప్ లో సాలూర సహకార సంఘం వద్ద యూరియా నిల్వలు ఉన్నట్లు చూపించింది. ఈ సమాచారం తెలుసుకున్న పరిసర గ్రామాలకు చెందిన రైతులంతా ఒక్కసారిగా సాలూరకు తరలివచ్చారు. భారీగా రైతులు తరలిరావడంతో ఒక్కసారిగా తోపులాట, గందరగోళం చోటుచేసుకుంది. తీరా అక్కడికి చేరుకున్న రైతులకు స్టాక్ విషయంలో స్పష్టత లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. యాప్‌లో ఉన్న సమాచారానికి, క్షేత్రస్థాయిలో ఉన్న నిల్వలకు పొంతన లేకపోవడంతో అధికారులతో రైతులు వాగ్వాదానికి దిగారు. సాగు సమయం మించిపోతుండటంతో యూరియా కోసం ఇన్ని ఇబ్బందులు పడాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే యూరియా నిల్వలను అందుబాటులోకి తేవాలని, యాప్‌లలో సరైన సమాచారం ఉండేలా చూడాలని కోరుతున్నారు.

## ధర్పల్లి ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**నిజామాబాద్ జిల్లా 11 ఫిబ్రవరి(డీడీ9 వార్త) :** ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో వివిధ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో కొత్తగా భర్తీ చేసే 100 సీట్లతో పాటు.. 7, 8, 9, 10 తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీలను ఈ ప్రక్రియ ద్వారా భర్తీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 28వ తేదీలోపు సమీపంలోని మీసేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం పాఠశాల పనివేళల్లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం


**నిజామాబాద్ జిల్లా 11 ఫిబ్రవరి(డీడీ9 వార్త) :** నిజామాబాద్ నగరంలోని నాగారం సమీపంలో ఉన్న నందిగుట్ట చెరువులో బుధవారం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు ఐదో టౌన్ ఎస్ఐ ఎం.గంగాధర్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసుల కథనం ప్రకారం మృతుడి వయస్సు సుమారు 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటుందని అంచనా వేస్తున్నారు. తామర పూలు కోసేందుకు చెరువులోకి దిగి, ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లభ్యం కాలేదు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు లేదా కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే 8712659727 ఫోన్ నంబర్ ద్వారా ఐదో టౌన్ పోలీసులను సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

## నేడు భారత్ బంద్.. విద్యాసంస్థలకి సెలవు ఉందా




**బజార్హత్నూర్, ఫిబ్రవరి 11(డిడి9 వార్తన్యూస్):-** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త కార్మిక చట్టాలు భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం కు వ్యతిరేకంగా రైతు, కార్మిక సంఘాలు రేపు ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా బంద్కు పిలుపునిచ్చాయి. సుమారు 10 ప్రముఖ కార్మిక సంఘాలు ఈనిరసనలోపాల్గొంటున్నాయి.పాఠశాలలు కళాశాలలకు ప్రభుత్వం ఇంకా అధికారిక సెలవులు ప్రకటించలేదు, కానీ రవాణా సమస్యల కారణంగా చాలా చోట్ల విద్యాసంస్థలు మూసి వేయబడే అవకాశముంది.నిరసనకారులు కొత్తగా ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలు, విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లును రద్దు చేయాలి అని డిమాండ్ చేస్తున్నారు. అదనంగా, ఉపాధి హామీ పథకాలను బలోపేతం చేయాలని, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని నిలిపి వేయాలని కోరుతున్నారు.అత్యవసర సేవలు మాత్రం సాధారణంగాకొనసాగనున్నాయి.ఈ బంద్ ద్వారా రైతులు, కార్మికులు,వ్యతిరేక పార్టీలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వారు ఇటీవల ప్రభుత్వ విధానాలు ప్రజల జీవనాధారాలు, ఉద్యోగ భద్రత గ్రామీణ ప్రాంతాలపై ప్రభావం చూపుతున్నాయని హెచ్చరిస్తున్నారు.

## రోజూ స్కిప్పింగ్ చేయడం మంచిదేనా



ఇటీవలి కాలంలో మన జీవనశైలి చాలా మారిపోయింది. సమయానికి తినకపోవడం, తగినంత నిద్ర లేకపోవడం, వ్యాయామం చేయకపోవడం, మరికొన్ని అనారోగ్యకరమైన అలవాట్లు ఆరోగ్య సమస్యలకు దారితీ స్తున్నాయి. అయితే, ఆరోగ్యంగా ఉండటానికి శారీరక శ్రమ చాలా ముఖ్యం. రోజూ 15 నిమిషాలు స్కిప్పింగ్ చేయవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నారు.

గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది..స్కిప్పింగ్ చేయడం వల్ల గుండెకు సంబంధించిన కండరాలు బలపడతాయి. ఇది గుండెకి అవసరమైన ఆక్సిజన్, పోషకాలు అందించే రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. తద్వారా గుండెపోటు ప్రమాదం తగ్గుతుంది.బరువు తగ్గడంలో సహాయపడుతుంది..స్కిప్పింగ్ బరువు తగ్గడంలో సహాయపడుతుంది. బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. ఈ వ్యాయామం మీ జీవక్రియను పెంచుతుంది.ఎముకలు బలపడతాయి..రోజూ స్కిప్పింగ్ చేయడం వల్ల కాళ్లు, తొడలు, భుజాలు, చేతులు వంటి కండరాలు బలపడతాయి. ఇది ఆస్టియోపోరోసిస్, పగుళ్ల ప్రమా దాన్ని తగ్గిస్తుంది. బలహీనమైన కండరాలు ఉన్నవారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.డయాబెటిస్ నియంత్రణ..స్కిప్పింగ్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

## ఇవాళ మిశ్రమ ఫలితాలతో ముగిసిన భారత స్టాక్ మార్కెట్లు




ఇవాళ(బుధవారం) భారతీయ స్టాక్ మార్కెట్లు ఒడిదొడుకుల మధ్య సాగి, చివరికి మిశ్రమ ఫలితాలతో ముగిశాయి. ఇన్వెస్టర్లు దాదాపు రోజంతా అప్రమత్తంగా వ్యవహరించడంతో ఇండెక్స్‌లు కీలక స్థాయిల వద్దే తచ్చాడాయి.

నిఫ్టీ 18.70 పాయింట్లు పెరిగి 25,953.85 దగ్గర ముగిసింది. సెన్సెక్స్ 40.28 పాయింట్లు కోల్పోయి 84,233.64 వద్ద ముగిసింది. మొత్తంగా చూస్తే, ఇవాళ మార్కెట్ ఒక దిశానిర్దేశం లేకుండా 'సైడ్-వేస్' (ాఅఱసవఖఽఎం)లో కదిలింది. నిఫ్టీ సానుకూలంగా ముగిసినప్పటికీ, సెన్సెక్స్ స్వల్ప నష్టాలను చవిచూడటం మార్కెట్లో ఉన్న అనిశ్చితిని తెలియజేస్తోంది.ముఖ్యంగా బ్యాంకింగ్, ఐటీ రంగాలలో అమ్మకాల ఒత్తిడి సెన్సెక్స్‌ను వెనక్కి లాగగా, కొన్ని ఎంపిక చేసిన మిడ్-క్యాప్ షేర్లు నిఫ్టీకి మద్దతునిచ్చాయి. రేపు (గురువారం) సెన్సెక్స్ ఎక్స్‌పైరీ ఉండటంతో ట్రేడర్లు చాలా జాగ్రత్తగా వ్యవహరించడం కనిపించింది.మార్కెట్ ప్రస్తుతం కీలకమైన సపోర్ట్, రెసిస్టెన్స్ స్థాయిల మధ్య ఉంది. నిఫ్టీ 26,000 మార్కును అందుకోవడానికి ప్రయత్నిస్తుండగా, సెన్సెక్స్ 84,000 స్థాయిని నిలబెట్టుకోవడానికి పోరాడుతోంది. రేపు సెన్సెక్స్ వీక్లీ ఎక్స్‌పైరీ రోజు కావున వోలటాలిటీ (ఎక్కువగా ఉండే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

ఇవాల్టి ట్రేడింగ్‌లో ఆటో, ఫార్మా,ూాఖ బ్యాంక్ స్టాక్‌లు లాభపడ్డాయి.

## ప్రణాళిక బద్ధంగా చదివితే మెరుగైన ఫలితాలు వస్తాయి




**డిడి9 వార్తా గుడిహత్నూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మాడల్ స్కూల్ :** కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ల విద్యార్థులకు బుధవారం పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సీనియర్ జర్నలిస్ట్ నాగుల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మోటివేషనల్, కెరీర్ గైడెన్స్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ బి.సురేందర్ సైబర్ నేరాలపై, అల్లం సాయి కృష్ణ కెరీర్ గైడెన్స్ పై, బద్దం పురుషోత్తం రెడ్డి, రమణ గౌడ్ గొడిసెల లు మోటివేషనల్ సెషన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారి సురేందర్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు పోన్ చేస్తే మన వ్యక్తిగత సమాచారమును చెప్పవద్దని, తెలియని లింక్స్ మీ పోన్ కు వస్తె ఓపెన్ చేయవద్దని అన్నారు. ఇటీవల డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళ్లు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అసలు డిజిటల్ అరెస్ట్ లు ఉండవని అన్నారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే 1930 కు కాల్ చేయాలని ఆయన సూచించారు. అనంతరం అల్లం సాయి కృష్ణ మాట్లాడుతూ 10 వ తరగతి, ఇంటర్మీడియట్ ల తర్వాత విద్యార్థులు ఏయే కోర్సులు ఎంపిక చేసుకోవాలి, ఆయా కోర్సులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉన్నత విద్యా అవకాశాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. అనంతరం రమణ గౌడ్ గొడిసెల మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావద్దని, ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి మార్కులు వస్తాయని తెలిపారు. పరీక్షల సమయంలో సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. చదువుతున్న సమయంలో పాటించాల్సిన సూత్రాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి పరిచారు. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పరీక్షలకు ముందు విద్యార్థులు మానసికంగా, ఆరోగ్యంగా ఉండేందుకు ఆచరించాల్సిన నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరే శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం వద్ద పోలీసుల మానవత్వం

**- కుప్పకూలిన వృద్ధుడిని భుజాన మోసిన సిబ్బంది**

**- నిజామాబాద్ జిల్లా పోలీసుల సమయస్ఫూర్తిపై ప్రశంసలు**



**నిజామాబాద్ జిల్లా 11 ఫిబ్రవరి(డీడీ9 వార్త) :** ఎన్నికల విధుల నిర్వహణలో ఉంటూనే ఆపదలో ఉన్న ఒక నిస్సహాయ వృద్ధుడిని కాపాడి పోలీసులు తమలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. నిజామాబాద్‌లోని ఒక పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేయడానికి వచ్చిన ఒక వృద్ధుడు ఒక్కసారిగా అస్వస్థతకు గురై కింద పడిపోయాడు. ఎండ తీవ్రత వల్ల లేదా అనారోగ్యం కారణంగా ఆయన స్పృహ కోల్పోవడంతో అక్కడి వారు ఆందోళన చెందారు. ఆ సమయంలో అక్కడ భద్రతా విధుల్లో ఉన్న జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించారు. బాధిత వృద్ధుడిని వెంటనే స్ట్రెచర్‌పై పడుకోబెట్టి అంబులెన్స్ వరకు స్వయంగా మోసుకెళ్లారు. ట్రాఫిక్ ఆటంకాలు కలగకుండా యుద్ధప్రాతిపదికన ఆయనను అంబులెన్స్‌లో ఎక్కించి, సమీప ఆసుపత్రికి తరలించారు. పోలీసుల సకాలంలో స్పందించడం వల్లే ఆ వృద్ధుడి ప్రాణాలు నిలిచాయని వైద్యులు పేర్కొన్నారు. వెల్లువెత్తుతున్న ప్రశంసలు: ఎన్నికల బందోబస్తులో అత్యంత బిజీగా ఉండి కూడా, సాటి మనిషి ప్రాణం కోసం వారు చూపిన చొరవను ప్రజలు కొనియాడుతున్నారు. కేవలం లాఠీ పట్టుకోవడమే కాదు, ఆపదలో చేయి అందించడం కూడా తమ విధి అని నిరూపించిన సదరు పోలీసు సిబ్బందిని పలువురు సామాజిక కార్యకర్తలు, ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## నిజామాబాద్‌లో పోలింగ్ పోరు.. బోధన్‌లో ఉద్రిక్తత

**- పలుచోట్ల చెలరేగిన ఘర్షణలు..**

**- లాఠీఛార్జ్ చేసిన పోలీసులు**

**- గూపన్‌పల్లి వద్ద బీజేపీ - కాంగ్రెస్ శ్రేణుల వాగ్వాదం**

**- సాయంత్రం 5కు ముగిసిన పోలింగ్**







**బోధన్, నిజామాబాద్ జిల్లా 11 ఫిబ్రవరి(డీడీ9 వార్త) :** నిజామాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా హోరెత్తింది. బుధవారం జరిగిన పోలింగ్ ప్రక్రియ పలుచోట్ల ఉద్రిక్తతలకు దారితీసింది. జిల్లా కేంద్రంతో పాటు బోధన్ పట్టణంలో రాజకీయ పార్టీల మధ్య ఆధిపత్య పోరు ఘర్షణలకు దారితీయడంతో పోలీసులు లాఠీలకు పనిచెప్పారు.నిజామాబాద్ నగరంలోని 3వ డివిజన్ గూపన్‌పల్లి వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. బీజేపీ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నగేశ్ రెడ్డి వర్గీయుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. పోలింగ్ కేంద్రం వద్దకు ఎమ్మెల్యేల అనుమతి విషయంలో తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలివానలా మారింది. కమాన్ వద్ద కార్యకర్తలు భారీగా గుమిగూడటంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఎంత చెప్పినా వినకపోవడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేసి గుంపును చెదరగొట్టారు. బోధన్ పట్టణం 20, 21 వార్డుల వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు పరస్పరం దాడులకు దిగారు. మధుమలాంచ హైస్కూల్ ప్రాంతంలో అల్లరిమూకలు సృష్టించిన గందరగోళంపై పోలీసులు కఠినంగా వ్యవహరించారు. స్పెషల్ పోలీస్ టీమ్ రంగంలోకి దిగి పరిస్థితిని సెట్ చేసింది. 16వ వార్డులో ఓటర్ లిస్టులను బయటకు తెస్తున్నారనే ఫిర్యాదులపై సబ్ కలెక్టర్ వికాస్ మహతో నేరుగా రంగంలోకి దిగి అభ్యర్థులను హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియకు ఓటర్లు భారీగా తరలివచ్చారు. భీమ్‌గల్ మున్సిపాలిటీలో మాత్రం ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా ముగిశాయి. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ సమయం ముగియడంతో అధికారులు గేట్లు క్లోజ్ చేశారు. అప్పటికే లైన్లలో ఉన్న వారికి ఓటు హక్కు కల్పించారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు.

## పుర పోరులో పోటెత్తిన ఓటర్లు.. నిజామాబాద్ జిల్లాలో 61.90 శాతం పోలింగ్




**నిజామాబాద్ జిల్లా 11 ఫిబ్రవరి(డీడీ9 వార్త) :** నిజామాబాద్ జిల్లాలోని 4 పురపాలక సంఘాలకు బుధవారం జరిగిన రెండో విడత సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరడంతో పోలింగ్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. జిల్లా వ్యాప్తంగా సాయంత్రం 5 గంటల వరకు 61.90 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు ధృవీకరించారు.భీమ్‌గల్‌లో అత్యధికం..


**కార్పొరేషన్‌లో తగ్గిన ఉత్సాహం**

జిల్లాలోని 146 వార్డుల్లో జరిగిన ఈ ఎన్నికల్లో ఓటర్లు చైతన్యాన్ని ప్రదర్శించారు. ముఖ్యంగా భీమ్‌గల్ మున్సిపాలిటీలో అత్యధికంగా 69.70 శాతం పోలింగ్ నమోదు కాగా.. నిజామాబాద్ కార్పొరేషన్‌లో మాత్రం ఉత్సాహం కొంత తగ్గి 59.12 శాతానికే పరిమితమైంది. ఇతర మున్సిపాలిటీలైన బోధన్‌లో 68.64 శాతం, ఆర్మూర్ లో 68 శాతం మేర ఓటింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో పురుషుల కంటే మహిళలే పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. జిల్లా మొత్తం మీద పురుషులు 1,45,098 మంది ఓటేశారు (60.86%) మహిళలు 1,61,597 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు (62.87%). మహిళా ఓటర్లే గెలుపోటములను శాసించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఉదయం 9 గంటల సమయానికి జిల్లాలో కేవలం 8.25 శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 1 గంటకు 39.68 శాతానికి, సాయంత్రం 5 గంటలకు అది 61.90 శాతానికి చేరుకుంది. అదనపు కలెక్టర్ నేతృత్వంలో అధికారులు పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు సమీక్షించారు.

**ఈ నెల 13న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం**

పోలింగ్ ముగియడంతో అభ్యర్థుల జాతకాలు బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమయ్యాయి. ఈ నెల 13న జరగనున్న ఓట్ల లెక్కింపుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 729 పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు మధ్య పోలింగ్ ప్రక్రియను ముగించినట్లు యంత్రాంగం ప్రకటించింది.

## అందుకు ఒప్పుకోకపోతే సంస్థను వీడొచ్చు.. ఉద్యోగులకు తేల్చి చెప్పిన గూగుల్





ఏఐ రంగానికి సంబంధించి గూగుల్ ప్లాన్స్‌తో ఏకీభవించలేని ఉద్యోగులు స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకోవచ్చని సంస్థ తాజాగా పేర్కొంది. గూగుల్ బిజినెస్ ఆర్గనైజేషన్ విభాగానికి చెందిన ఉద్యోగులకు సంస్థ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఫిలిప్ షిండ్లర్ ఓ అంతర్గత లేఖలో ఈ విషయాన్ని స్పష్టం చేసినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ముఖ్యంగా అడ్వర్టైజమెంట్, సర్వీసులు తదితర బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు, గ్లోబల్ రెవెన్యూ గ్రోత్ విభాగానికి చెందిన వారిని ఉద్దేశించి షిండ్లర్ ఈ లేఖను పంపారని తెలుస్తోంది2026 సంవత్సరాన్ని గూగుల్ మంచి లాభాలతో మొదలుపెట్టినప్పటికీ ఏఐ రంగంలో నిత్య మార్పులు తప్పవని షిండ్లర్ పేర్కొన్నారు. మెరుపు వేగంతో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, వెనకబడితే కోల్పోయేది చాలా ఉంటుందని హెచ్చరించారు. కాబట్టి, ఏఐకి సంబంధించి కంపెనీ ప్రణాళికలతో ఏకీభవించలేని, అంగీకరించలేని ఉద్యోగులు స్వచ్ఛంద పదవీ విరమణ చేయాలని సూచించారు. ఏఐతో కలిగే పెను ప్రభావాలను స్వీకరించకతప్పదని చెప్పారు. ఇలా కుదరదన్న వారు సంస్థను వీడొచ్చని స్పష్టం చేశారు. ఇందుకు పరిహారాన్ని కూడా సంస్థ చెల్లిస్తుందని తెలిపారు.సొల్యూషన్స్ విభాగం, సేల్స్, కార్పొరేట్ డెవలప్‌మెంట్ తదితర విభాగాల్లోని వారికి ఈ ప్రత్యామ్నాయాన్ని ఆఫర్ చేశారు. జీబీఓ విభాగం కార్యకలాపాలు గూగుల్ దీర్ఘకాలిక లక్ష్యాలకు అవసరమైనప్పటికీ రాబోయే రోజుల్లో కష్టమర్లకు ఇస్తున్నట్టు తెలిపారు.

# హైదరాబాద్-తిరుపతి ప్రయాణికులకు రైల్వే గుడ్ న్యూస్ రేపు మాత్రమే



హైదరాబాద్ :హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే ఓ గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మార్గంలో ప్రయాణికుల రద్దీ అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో రేపు ఓ ప్రత్యేక రైలు నడుపుతోంది. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ఇలా ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. అలాగే ఈ రైలు బయల్దేరే సమయాలు, హాల్ట్ లు, ఇతర వివరాలను కూడా ఎక్స్ లో ట్వీట్ చేసింది. కాబట్టి కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే ప్రయాణికులు వీటిని గమనించాల్సి ఉంటుంది.కాచిగూడ నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు నంబర్ 07511 ను రేపు (ఫిబ్రవరి 12) న నడపాలని అధికారులు నిర్ణయించారు. ఇది కేవలం వన్ వే ట్రైన్ మాత్రమే. కాచిగూడలో ఈ ఎక్స్ ప్రెస్ రైలు రాత్రి 10.40కి బయలుదేరుతుంది. ఇది మరుసటి రోజు (ఫిబ్రవరి 13)న ఉదయం 10 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. అలాగే ఈ రైలుకు ఉందా నగర్, షాద్ నగర్, జడ్చర్ల మహబూబ్ నగర్, వనపర్తి రోడ్డు, గద్వాల్, కర్నూలు సిటీ, డోన్, గుత్తి, తాడిపత్రి, యర్రగుంట్ల, కడప, ఒంటిమిట్ట, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో హాల్ట్ లు ఇచ్చారు. ఇందులో థర్డ్ ఏసీ, చైర్ కార్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్ లు ఉంటాయి.కాబట్టి రేపు కాచిగూడ నుంచి తిరుపతికి ప్లాన్ చేసుకునే ప్రయాణికులు టికెట్లు బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఈ మార్గంలో ఇప్పటికే పెరుగుతున్న రద్దీతో ప్రయాణికులకు టికెట్లు అందడం లేదు. దీంతో ఈ ప్రత్యేక రైలును కేవలం ఒకవైపుకే నడుపుతున్నారు. తిరుపతి నుంచి తిరుగు ప్రయాణంలో మాత్రం ప్రస్తుతం బాగానే రైళ్లు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు మరికొన్ని ప్రత్యేక రైళ్లను కూడా వివిధ రైల్వే నడుపుతోంది.

# హైదరాబాద్ అరుణాచలం.. అతి తక్కువ ధరకే బెస్ట్ ప్యాకేజీ..



హైదరాబాద్ :మహా శివరాత్రిని పురస్కరించుకుని అనేకమంది భక్తులు జ్యోతిర్లింగాల దర్శనానికి వెళ్తుంటారు. అలాంటి వారికోసం బెస్ట్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ టూర్ లో భాగంగా తక్కువ ధరకే ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చు. ఈ దివ్య దక్షిణ యాత్ర, జ్యోతిర్లింగాల దర్శనం ప్రత్యేక రైలు టూర్ ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్ర మొత్తం 7 రాత్రులు, 8 రోజుల పాటు సాగనుంది. ఈ టూర్ లో భాగంగా అరుణాచలం, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, తిరువనంతపురం, తిరుచ్చి, తంజావూరు వంటి పవిత్ర క్షేత్రాలను దర్శించుకోవచ్చు.

దివ్య దక్షిణ యాత్రలో భాగంగా సికింద్రాబాద్ నుంచి రైలు ప్రారంభం కానుంది. ఈ రైలు టికెట్ వివరాలు చూస్తే పెద్దలకు రూ.14,700 గా ఉంది. అలాగే 5 నుంచి 11 ఏళ్ల పిల్లలకు రూ.13,800ల టికెట్ ధరను అధికారులు నిర్ణయించారు. ఇక కంఫర్ట్ క్లాస్ అయితే పెద్దలకు రూ. 28,700, చిన్నారులకు రూ.27,400 గా నిర్ణయించారు.ఈ టూర్ లో అరుణాచలం, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు.. తదితర ప్రముఖ క్షేత్రాలను సందర్శించే అవకాశం ఉంది. ఇక ఈ పర్యటన మొత్తం 7 రోజులు, 8 రాత్రులుగా ఉంటుంది. ఇందుకు సంబంధించిన రైలు.. సికింద్రాబాద్, జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది. ఈ స్టేషన్లలో ఏదైనా స్టేషన్ నుంచి మీరు రైలు ఎక్కే అవకాశం ఉంది.ఇక ఫిబ్రవరి 21న మధ్యాహ్నం 12 గంటలకు సికింద్రాబాద్ నుంచి రైలు స్టార్ట్ అవుతుంది. మరుసటి రోజు ఉదయం 9 గంటల 15 నిమిషాల వరకు అరుణాచలం చేరుకుంటుంది. అక్కడి నుంచి భక్తులు వసతి గృహానికి వెళ్తారు. అనంతరం అరుణాచలం ఆలయాన్ని సందర్శిస్తారు. ఇక మూడో రోజు రామేశ్వరం ఆలయ దర్శనం ఉంటుంది. అలా రాత్రి రామేశ్వరంలోనే బస ఉంటుంది. నాలుగోరోజు రామేశ్వరం నుంచి మధురై వెళ్తారు. ఐదో రోజు రాక్ మెమోరియల్, గాంధీ మండపం, సన్ సెట్ పాయింట్ ను సందర్శిస్తారు. ఇక కన్యాకుమారిలోనే డిన్నర్, రాత్రి బస ఉంటుంది.ఇక ఆరో రోజు త్రివేంద్రం బయలుదేరుతారు. అక్కడ శ్రీ పద్మనాభస్వామి ఆలయం, కోవలం బీచ్ ను సందర్శిస్తారు. ఏడోరోజు బృహదీశ్వర ఆలయాన్ని సందర్శిస్తారు. అలా చివరగా సికింద్రాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు. తంజావూరు రైల్వే స్టేషన్ లో రాత్రి 8 గంటలకు ట్రైన్ ఉంటుంది. ఎనిమిదో రోజు ప్రయాణంలోనే ఉంటారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు రాత్రి 9 గంటలకు రైలు చేరుకుంటుంది. దాంతో ఈ టూర్ ముగుస్తుంది. ఇక టూర్ కు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఐఆర్‌సీటీసీ టూరిజం అధికారిక వెబ్ సైట్ ను సందర్శించండి.

# ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం గుడ్ న్యూస్



హైదరాబాద్ :ఉద్యోగులకు బిగ్ అప్డేట్. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరోగ్య పథకంలో మార్పులకు సిద్ధమైంది. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులకు కొత్త ఆరోగ్య పథకం అమలు చేయనుంది. ఈ కొత్త పథకం పైన ఆరోగ్య శ్రీ ట్రస్టు సీఈవో, ఉన్నతాధికారులు, పలు ఉద్యోగ సంఘాలతో సమావేశం అవ్వాలని నిర్ణయించనున్నారు. పాత పథకంలో ఉన్న పలు లోపాలను సవరించి కొత్త ఆరోగ్య పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది.ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ ఆరోగ్య పథకానికి 'న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీం'గా వ్యవహరించాలని నిర్ణయిచారు. ఈ పథకాన్ని అమలు చేసేందుకు ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్ (ఈహెచ్‌సీటీ) ఏర్పాటు కానుంది. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య సేవలను రాజీవ్ ఆరోగ్య శ్రీ ట్రస్టు ద్వారా అందిస్తున్నారు. ఈ సేవలు నామమాత్రంగానే ఉన్నాయనే అభిప్రాయం ఉద్యోగుల్లో కనిపిస్తోంది.కాగా, బకాయిలు సరిగా చెల్లించకపోవడంతో ఈహెచ్ఎస్ కార్డులు కొన్నిచోట్ల చెల్లుబాటు కావడం లేదని ఉద్యోగులు ఫిర్యాదులు చేస్తున్నారు. మొదట నగదు చెల్లించి, క్లెయిమ్ చేసుకుంటున్నప్పటికీ మొత్తం నగదు తిరిగి రావడం లేదని వాపోతున్నారు. దీంతో ఉద్యోగులు కాస్త ఇబ్బందులకు గురవుతున్న అంశాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలోనే కొత్త ఆరోగ్య పథకాన్ని తీసుకురావాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో ఉద్యగుల కాంట్రిబ్యూషన్ పైనా తాజాగా కీలక ప్రతిపాదన చేసారు. ఉద్యోగుల భాగస్వామ్యంతోప్రభుత్వ తాజా నిర్ణయం మేరకు కొత్తగా అమలయ్యే పథకంలో ఉద్యోగుల బేసిక్ నుంచి ఒకటి న్నర శాతం నగదు భాగస్వామ్యంతో అమలు చేయాలని భావిస్తున్నారు. ఈ మేరకు కొత్త మార్గదర్శకాలు విడుదల చేసేందుకు సర్కారు సిద్ధమైనట్లు సమాచారం. ఒక ప్రభుత్వ ఉద్యోగికి రూ.50 వేల బేసిక్ ఉంటే నెలకు రూ.750 వరకు కొత్త పథకంలో ఉద్యోగి కాంట్రిబ్యూషన్‌గా చెల్లించాల్సి ఉంటుందని చెబుతున్నారు. గురువారం ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ పథకం అమలు విధి విధానాలపై పూర్తి స్పష్టత రానుంది.తొలుత ఈ పథకాన్ని బీమా విధానంలో అమలు చేయాలనుకున్నా తర్వాత ట్రస్టు విధానంలోనే అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు పర్యవేక్షణలోనే ఇది కొనసాగనుంది. ఉద్యోగుల బకాయిల విషయంలోనూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతీ నెలా విడుదల చేస్తోంది. ఇక, ఆరోగ్య శ్రీ పథకంలోనూ కొత్త మార్పులు.. ఉద్యోగుల భాగస్వామ్యం తో కలిపి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతోంది.

# శ్రీశైలం సహా 43 శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు




శ్రీశైలం:మహా శివరాత్రి వేళ తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం పెద్ద సంఖ్యలో అదనపు బస్సులను ఏర్పాటు చేసింది. 43 శైవ క్షేత్రాలకు రాక పోకలు సాగించేందుకు ప్రత్యేక బస్సులు ప్రకటించింది. స్పెషల్ బస్సుల్లో ఆర్టీసీ టికెట్ ధరలను సవరించింది. మహాలక్ష్మీ పథకం ఈ బస్సుల్లోనూ అమలు కానుంది. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల నుంచి శ్రీశైలం కు స్పెషల్ బస్సులను ఖరారు చేసింది. శివరాత్రి ప్రత్యేక బస్సులు ఈ నెల 14 నుంచి 16 వరకు అందుబాటులో ఉండను న్నాయి. మహా శివరాత్రి పర్వదినం వేళ భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. అందులో భాగంగా శ్రీశైలానికి 781, వేములవాడకు 416, ఏడుపాయలకు 249, కీసరగుట్టకు 326, వేలాలకు 127, కాళేశ్వరానికి 71తో పాటు రాష్ట్రంలోని కొమురవెల్లి, అలంపూర్, ఉమామహే శ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు 273 ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడపనుంది.శ్రీశైలం కు పెద్ద సంఖ్యలో భక్తులు వెళ్లే అవకాశం ఉండటంతో.. హైదరాబాద్ లోని ఎంజీబీఎస్ తో పాటుగా హైదరాబాద్ లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కె.పి.హెచ్.బి, బీహెచ్ ఈఎల్ నుంచి ప్రత్యేక బస్సులు భక్తులకు అందుబాటులో ఉండనున్నాయి. ప్రత్యేక బస్సుల్లో 1.5 టైమ్స్ వరకు టికెట్ ధరలను సవరించగా.. రెగ్యులర్ సర్వీస్ల టికెట్ చార్జీల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. సవరించిన ఛార్జీలు ఈ నెల 14నుంచి 16తేది వరకు (మూడు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే అమల్లో ఉంటాయి.ప్రయాణికులకు సమాచారం తెలిపే విధంగా స్పెషల్ సర్వీసులకు బస్సులకు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సైతం ఆర్టీసీ ఏర్పాటు చేసింది. గత శివరాత్రితో పోల్చితే ఈ సారి 208 బస్సుల ను అదనంగా సంస్థ నడపనుంది. మహాలక్ష్మీ పథకం అమల్లో భాగంగా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు రాష్ట్రంలో ప్రయాణానికి ఉచిత బస్సు రవాణా సదుపాయం యధావిధిగా కొనసాగనుంది.

హైదరాబాద్ నుంచి శ్రీశైలంకు వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కూడా ఆర్టీసీ కల్పించింది. ముందస్తు బుకింగ్ చేసుకోవాలనుకునే వారు ద్వారా టికెట్స్ బుక్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. అదే విధంగా మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-2345 00 332లలో సంప్రదించవచ్చని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

## పచ్చని పందిళ్లు.. రంగురంగుల పూలుద : పోలింగ్ కేంద్రాలా లేక పెళ్లి మండపాలా



వరంగల్:వరంగల్ జిల్లాలోని వర్దన్నపేట మున్సి పాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ప్రారంభమైంది. మొత్తం 12 వార్డులకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించేందుకు అధికారులు వినూత్న ప్రయోగాలు చేశారు. సాధారణంగా పోలింగ్ కేంద్రాలు అంటే కిక్కిరిసిన క్యూ లైన్లు, గంభీరమైన వాతావరణం కనిపిస్తుంది. కానీ ఇక్కడ పర్యావరణ స్పృహను పెంపొందించేలా హరిత పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం విశేషం.పచ్చదనంతో స్వాగతంపోలింగ్ కేంద్రాలన పచ్చని తోరణాలు, రంగురంగుల పూలతో అధికారులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కేవలం అలంకరణకే పరిమితం కాకుండా.. పోలింగ్ కేంద్రం లోపల అంతా పచ్చదనంతో (గ్రీనరీ) నిండిపోయేలా మొక్కలను ఏర్పాటు చేశారు. ఓటు వేసి బయటకు వచ్చే ఓటర్లు తమ జ్ఞాపకాన్ని పదిలపరుచుకునేందుకు ప్రత్యేకంగా 'సెల్ఫీ పాయింట్స్' ఏర్పాటు చేశారు. అందమైన పూలతో అలంకరించిన ఈ పాయింట్ల వద్ద యువత, మహిళా ఓటర్లు ఆసక్తిగా ఫోటోలు దిగుతున్నారు.ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 20 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఈ 12 వార్డుల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి వివిధ పార్టీల నుంచి మొత్తం 50 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 10,526 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉదయం నుంచే ఓటర్లు స్వచ్ఛందంగా తరలివస్తుండటంతో పోలింగ్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది.రాజకీయ సమీకరణాలు – భద్రతరాజకీయంగా చూస్తే, ఇక్కడ ప్రధాన పోటీ అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీల మధ్యే నెలకొంది. ఇరు పార్టీల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోలింగ్ సరళిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.


ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించి, పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షిస్తున్నారు.

## 3 కార్పొరేషన్లుగా జీహెచ్ఎంసీ, ఇక రాజధానిగా



హైదరాబాద్ :గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) స్వరూపం మారిపోయింది. నేటి నుంచి మూడు కార్పోరేషన్లుగా గ్రేటర్ కొనసాగనుంది. 300 డివిజన్లకు విస్తరించి మూడు కార్పొరేషన్లుగా విభజించింది. ఈ మూడు కార్పోరేషన్లకు కొత్త కమీషనర్లను నియమించింది. అదే విధంగా ఐఏఎస్ అధికారుల బదిలీల పైన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రముఖ భవనాలన్నీ జీహెచ్ఎంసీ పరిధికే వచ్చాయి. రాజధాని నగరంగా జీహెచ్ఎంసీనే కొనసాగనుంది.నేటి నుంచి గ్రేటర్ హైదరాబాద్ మూడు కార్పోరేషన్లుగా కొత్త రూపం సంతరించుకుంది. దీంతో, ఇక నుంచి జీహెచ్ఎంసీతో పాటూ సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్లు గా రూపాంతరం చెందాయి. 3 కార్పొరేషన్లకు కమిషనర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా సృజన, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా వినయ్ కృష్ణారెడ్డి నియమితులయ్యారు.అయితే.. గ్రేటర్ కాల పరిమితి పూర్తి కావటంతో మూడు కార్పొరేషన్లకు స్పెషల్ ఆఫీసర్‌గా జయేష్ రంజన్ కు బాధ్యతలు అప్పగించారు. కొత్త పాలకమండలి వచ్చే వరకు స్పెషల్ ఆఫీసర్‌గా జయేష్ రంజన్ కొనసాగనున్నారు. అదే విధంగా మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ ను నియమించారు. హైదరాబాద్ ఈడీగా సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.కిరణాచారి నియమితులయ్యారు.హైదరాబాద్ మొత్తం డివిజన్ల సంఖ్య 300కు చేరింది. 60 సర్కిళ్లు, 12 జోన్లతో పరిపాలన వ్యవస్థ ఉండనుంది. ఫిబ్రవరి 10న జీహెచ్ఎంసీ పాలకమండలి గడువు కూడా పూర్తైంది. దీంతో ప్రభుత్వం మూడు కార్పొరేషన్ల ఏర్పాటు పూర్తి చేసింది. ఇదే సమయంలో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎస్సీ అభివృద్ధి శాఖ ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్ నియమితులయ్యారు. గిరిజన సంక్షేమ ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్ కొనసాగనున్నారు.

## భాగ్యనగరంలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు..



హైదరాబాద్, ఫిబ్రవరి 11: హైదరాబాద్ నగరంలో భారీగా గంజాయి రవాణా విక్రయానికి పాల్పడుతున్న నెట్‌వర్క్‌ను పోలీసులు గుట్టురట్టు చేశారు. వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్, ఎస్ఆర్ నగర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో 70 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన గంజాయి విలువ సుమారు రూ.35 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన మనీల్ దలబెహరా, ఇస్మాయిల్ రైతా అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. మనీల్ దలబెహరా అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో ఒడిశాలో గంజాయి సాగు చేశాడు. ఆయన పండించిన గంజాయిని హైదరాబాద్‌లో విక్రయించాలని ప్లాన్ చేశాడు. ఈ క్రమంలో మేడ్చల్‌లో నివసిస్తున్న ఒడిశాకు చెందిన ఇస్మాయిల్ సహకారంతో నగరంలో మనీల్ దలబెహరా సరఫరా చేశాడు. ఇస్మాయిల్ ఓ ప్రైవేట్ పరిశ్రమలో పనిచేస్తూ.. గంజాయి విక్రయం నిర్వహిస్తున్నట్లు తమ విచారణలో వెల్లడైందని అన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించామని, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి 70 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు.. భూసేకరణ షురూ..



హైదరాబాద్, ఫిబ్రవరి 11: మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూసీ అభివృద్ధికి భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం ఫేజ్ ఏ1లో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్లు, ఫేజ్ ఏ2లో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్లు పరిధిలో భూసేకరణ చర్యలు చేపట్టనున్నారు అధికారులు.హైదరాబాద్, గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో భూముల సేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. సుమారు 50 ఎకరాలకు పైగా భూమి సేకరించేందుకు ప్రక్రియ ప్రారంభమైంది. భూ యజమానులకు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆయా యజమానులు తమ హక్కుల పత్రాలు(పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు) నిర్దేశిత సమయంలో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఏమైనా అభ్యంతరాలుంటే నిర్ణీత సమయంలో తెలియజేయాలని అధికారులు సూచించారు.సర్వే నంబర్లు, గ్రామాల వారీగా పూర్తి జాబితాను కూడా ప్రకటించారు. 2013 నిబంధనల ప్రకారం.. ఈ భూసేకరణ ప్రక్రియను అధికారులు చేపట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, అభివృద్ధి పనులు దశలవారీగా కొనసాగనున్నాయి.




# ఇక డాక్టర్ శ్రీలీల..
# ఎంబిబిఎస్ పట్టా పుచ్చుకున్న నటి

టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల తన జీవితంలో ఒక అద్భుతమైన ఘట్టాన్ని పూర్తిచేసుకుంది. వెండితెరపై నటిగా అలరిస్తున్న ఆమె, ఇప్పుడు అధికారికంగా డాక్టర్ శ్రీలీలగా మారారు. తన మెడికల్ డిగ్రీని విజయవంతంగా పూర్తి చేసిన శ్రీలీల తాజాగా కాన్వోకేషన్ వేడుకలో మెడిసిన్ పట్టాను అందుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు ఫోటోలు వైరల్‌గా మారాయి. నిజానికి శ్రీలీల తన తల్లి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలత గారిని స్ఫూర్తిగా తీసుకుని మెడిసిన్ వైపు అడుగులు వేశారు. గత ఏడాది చేతినిండా సినిమాలతో అత్యంత బిజీగా ఉన్నప్పటికీ, తన లక్ష్యం కోసం చదువుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఒక్కోసారి రోజంతా షూటింగ్‌లతో బిజీగా ఉంటూనే, విరామ సమయంలో పుస్తకాలు చదువుతూ ఆమె పడ్డ శ్రమ ఇప్పుడు ఫలించింది. చిన్నతనంలో తన అమ్మమ్మ అనారోగ్యం పాలైనప్పుడు ఒక వైద్యురాలిగా సేవ చేయాలన్న తన కోరికను ఆమె నేడు నెరవేర్చుకున్నారు.

# తొలి జీతంతో స్కూలు ప్రారంభం

## - నటి మోనాలిసా కీలక నిర్ణయం

మహా కుంభమేళాలో పూసల దండలు అమ్ముతూ ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించిన 'కుంభమేళా బ్యూటీ' మోనాలిసా ఇప్పుడు తన జీవితంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. తన మొదటి సినిమా నుంచి వచ్చే రెమ్యునరేషన్‌తో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభిస్తానని ప్రకటించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. సాధారణ జీవితం నుంచి సినీ రంగం వరకు ఆమె చేసిన ఈ ప్రయాణం ఇప్పుడు ఎంతో మందికి ప్రేరణగా మారింది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సమయంలో మోనాలిసా దండలు అమ్ముతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమెకు అనూహ్యంగా సినిమా అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం ఆమె సినీ పరిశ్రమలో అడుగుపెట్టి వరుస చిత్రాలతో బిజీగా మారింది. ఇటీవల ఆమె తొలి హిందీ చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భావోద్వేగానికి గురైంది. సినీ ప్రపంచంలోకి వచ్చినా తన పాత జీవితాన్ని ఎప్పటికీ మర్చిపోనని, ఆ అనుభవాలే తనకు బలం ఇచ్చాయని తెలిపింది. ఇటీవల మోనాలిసా మళ్లీ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లి గంగా తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించింది. తన జీవితాన్ని మార్చిన ఆ స్థలానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజానికి తిరిగి ఏదో చేయాలనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. మధ్యప్రదేశ్‌లోని ఖార్గోన్ జిల్లాలో బాలికల కోసం పాఠశాల స్థాపించాలన్నదే తన కల అని చెప్పింది. ఆ ప్రాంతాల్లో అమ్మాయిలకు సరైన విద్యావకాశాలు లేవని, చదువు లేక వెనుకబడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. బాలికల విద్య ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని, అందుకే తన సంపాదనను వ్యక్తిగత సౌకర్యాల కోసం కాకుండా భవిష్యత్ తరాల కోసం వినియోగించాలనుకుంటున్నానని మోనాలిసా స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆమె మూడు సినిమాలతో బిజీగా ఉంది. అందులో రెండు తెలుగు చిత్రాలు కాగా, మరోటి హిందీ చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్'. సినీ రంగంలో ఎదుగుతూ సమాజానికి సేవ చేయాలన్న ఆమె సంకల్పం నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది.






# నిఖిల్ స్వయంభు టీజర్ విడుదల

యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'స్వయంభు'. సమ్మర్ కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం బుధవారం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో అత్యున్నత సాంకేతిక విలువలతో, 3ఆ ఫార్మాట్‌లో రూపొందిన ఈ టీజర్ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నిఖిల్ క్రీస్తుశకం 985 నాటి పరాక్రమవంతుడైన యోధుడిగా కనిపిస్తున్నారు. భారీ సెట్టింగ్‌లు, అద్భుతమైన పీరియడ్ వార్ సీక్వెన్స్‌లతో కూడిన ఈ టీజర్, నిఖిల్ మేకోవర్ మరియు ఆయన యుద్ధ విన్యాసాలను అద్భుతంగా ఆవిష్కరించింది. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ విజువల్స్ సమకూర్చారు. 'కార్తికేయ-2' విజయం తర్వాత నిఖిల్ నటిస్తున్న ఈ చిత్రంపై టాలీవుడ్‌తో పాటు దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.

# పవన్, సురేందర్ రెడ్డి కాంబో

## పక్కా మాస్ ఎంటర్టైనర్ మూవీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ఈ భారీ ప్రాజెక్ట్ గురించి ఫిలిం నగర్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సురేందర్ రెడ్డి అంటే స్టైలిష్ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తాడు. కానీ ఈసారి పవన్ కళ్యాణ్ కోసం ఆయన తన పంథాను పూర్తిగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. పవన్ చేసిన యాక్షన్ సినిమా కంటే భిన్నంగా గతంలో సురేందర్ రెడ్డి అందించిన 'కిక్', 'రేసుగుర్రం' తరహాలో పక్కా హై-వోల్టేజ్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను పవన్ కోసం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ బాడీ లాంగ్వేజ్‌కు సరిపోయే మేనరిజమ్స్‌తో కూడిన వినోదాన్ని వెలికితీయడమే లక్ష్యంగా రచయిత వక్కంతం వంశీ ఈ స్క్రిప్ట్‌ను రూపొందించినట్లు సమాచారం. ఈ సినిమాలో పవన్‌కు జోడీగా ప్రభాస్ 'ఫౌజీ' సినిమా హీరోయిన్ ఇమాన్వీ పేరు ప్రముఖంగా వినిపిస్తుండటం విశేషం. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించి మరో క్రేజీ అప్‌డేట్ ఏమిటంటే, ఇందులో పవన్ కళ్యాణ్‌కు తమ్ముడిగా ఒక యువ అగ్ర హీరో నటించే అవకాశం ఉందని, అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో సాగే పక్కా మాస్ మూవీగా ఇది ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. నిర్మాత రామ్ తాళ్లూరి దాదాపు రూ. 250 కోట్ల భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తన రాజకీయ బాధ్యతల నడుమ షూటింగ్‌లో పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. 2026 మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా ఈ సినిమాను లాంఛనంగా ప్రారంభించి, 2027 సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ పక్కా ఎ÷-లాన్‌తో ఉన్నారు. ఇప్పటికే పవన్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' మార్చి 26, విడుదల



# ఓటిటిలోనూ దురంధర్ దూకుడు

ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్'. దాదాపు రెండు నెలలు థియేటర్లలో సందడి చేసి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన ఈ చిత్రం.. ఇప్పుడు ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'ధురంధర్'.. జనవరి 30న నెట్‌ఫ్లిక్స్ (ఔ౹బ్గౌ÷తిలీ) వేదికగా డిజిటల్ ప్రేక్షకుల ముందుకు అందుబాటులోకి వచ్చింది. స్ట్రీమింగ్‌కు వచ్చిన తొలిరోజు నుంచే వ్యూస్‌లో సత్తా చూపిస్తూ పలు రికార్డులను సొంతం చేసుకుంటోంది. పదిరోజుల్లో ఈ సినిమాకు దాదాపు 16 మిలియన్ల వ్యూస్ (15.9) వచ్చినట్లు నెట్‌ఫ్లిక్స్ తెలిపింది. మొదటి మూడు రోజుల్లోనే 7.6మిలియన్ల వ్యూస్‌తో గ్లోబల్ టాప్-10 నాన్ ఇంగ్లీష్ ఫిల్మ్స్ జాబితాలో నెం.1 స్థానంలో నిలిచిన 'ధురంధర్'. ఫిబ్రవరి 2 నుంచి 8 వరకూ 8.2 మిలియన్ల వ్యూస్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఏకంగా 11 దేశాల్లో నం.1 స్థానంలో కొనసాగుతోంది.తొలిభాగం సూపర్ హిట్ కావడంతో చిత్రబృందం రెట్టింపు ఉత్సాహంతో రెండో పార్ట్‌ను విడుదల చేసేందుకు సిద్ధమైంది. మొదటి భాగానికి మించి ఇది విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత జ్యోతి దేశ్‌పాండే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అందుకే ఐదు భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. తొలి చిత్రానికి కొనసాగింపుగా 'ధురంధర్2' రెడీ అవుతోంది. మార్చి 19న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన టీజర్ పార్ట్2పై అందరినీ ఆకట్టుకున్న విషయం తెలిసిందే.

